***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 09 జూన్, 2018.**

## అరెస్టులకు ఖండన

పెట్రోల్, డీజిల్ మరియు వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేస్తున్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, అసోసియేషన్‌ల నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని సిపిఐ, సిపిఐ(యం) రాష్ట్ర కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

అంతర్జాతీయ చమురు ధరలతో నిమిత్తం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న అధిక పన్నుల భారం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నుల వాటాలను తగ్గించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ ఈనెల 3న జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం మేరకు ఈరోజు రాష్ట్రవ్యాపితంగా రాస్తారోకో కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ పాతబస్టాండ్ వద్ద జరిగిన రాస్తారోకోలో సిపిఐ(యం), సిపిఐ, జనసేన, లోక్‌సత్తా, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, లారీ ఓనర్స్, ట్యాక్సీ ఓనర్స్ అసోసియేషన్స్‌లు పాల్గొన్నాయి.

శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం), సిపిఐలు ఖండిస్తున్నాయి. అరెస్టయినవారిలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జనసేన రాష్ట్ర నాయకులు పార్థసారధి, ముత్తంశెట్టి కృష్ణారావు, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, రాష్ట్రకమిటీ సభ్యులు డి.కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి డి.శంకర్, నాయకులు జి.కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎ.వి.నాగేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు కె.శ్రీదేవి, ఓపిడిఆర్ నాయకులు ఏసు, సిపిఐ(యం) సెంట్రల్ కమిటీ కార్యదర్శి డి.విష్ణువర్ధన్‌లతోపాటు 89 మందిని అరెస్టు చేశారు. వీరందరినీ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేరళ తరహాలో పన్నులు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్గించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**వై.వెంకటేశ్వరరావు**
**సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**జె.వి.సత్యనారాయణమూర్తి**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి**